క్లుప్తంగా

రెడ్డెమ్మా.. కరుణించు తల్లీ



భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్న రెడ్డెమ్మ ఆలయం

గుర్రంకొండ: రెడ్డెమ్మా..కరుణించు తల్లీ అని భక్తులు వేడుకున్నారు. మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన రెడ్డెమ్మతల్లి ఆలయంలో భక్తులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆదివారం ఆలయంలో అమ్మవారికి ఉదయాన్నే నైవేద్యాలు సమర్పించి విశేష పూజలు, అభిషేకాలు చేశారు. సంతానాన్ని ప్రసాదించే చల్లని తల్లిగా పేరుపొందిన అమ్మవారి ఆలయానికి ఉదయం నుంచే భక్తుల రాక మొదలైంది. ఆలయ పరిసరాల్లోని దిగువ తొట్లివారిపల్లెలో అమ్మవారి అర్చకుల కుటుంబీకులు పంపిణీ చేసే ఆకు పసరును సేవించి మహిళలు అమ్మవారి కోనేట్లో పవిత్ర స్నానమాచరించారు. తడిబట్టలతోనే అమ్మవారి ఎదుట సంతానం కోసం వరపడ్డారు. మొక్కులు తీరిన భక్తులు అమ్మవారికి బంగారు, వెండి, చీరెసారలతో మొక్కుబడులు చెల్లించుకొన్నారు. పలువురు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



మొక్కలు నాటుతున్న సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సభ్యులు

మదనపల్లె సిటీ: పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఏపీ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మునిగోపాలకృష్ణ కోరారు. ఆదివారం స్థానిక జీఆర్టీ ఉన్నత పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటుతామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి ఉస్మాన్‌సాహెబ్, ప్రొఫెసర్ శ్రీనివాసులు, టీఎస్ఎ. క్రిష్ణమూర్తి, గొల్లపూడి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ మదనపల్లె శాఖ ఆర్గనైజర్‌గా ఎస్.వి.నాయుడును ఎన్నుకున్నారు.

మల్లయ్యకొండకు ప్రత్యేక బస్సులు

మదనపల్లె సిటీ: తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్యకొండకు సోమవారం ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. ఉదయం 5.30 గంటలకు, 6.30 గంటలకు మదనపల్లె డిపో నుంచి బయలుదేరి మల్లయ్యకొండకు చేరుతుందన్నారు. తంబళ్లపల్లె రాగిమాను సర్కిల్ నుంచి మల్లయ్యకొండకు సాయంత్రం వరకు షటిల్ సర్వీసు నడుస్తుందన్నారు. భక్తులకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు

కలికిరి: మండలంలోని కొర్లకుంట సమీపంలోని సర్వోదయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దాతలు ఆదివారం అన్నదానం చేశారు. చలంకోట పాపులమ్మ, రేపనోళ్ల రాజమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్వాతి, దుర్యోధన, జగన్, స్వర్ణలత తదితరులు అన్నదానం చేశారు. అలాగే ఆశ్రమంలో ఉండేవారికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వసుంధరమ్మ, మేనేజర్ విజయ్‌కుమార్‌తో పాటు చరణ్ ,రెడ్డెమ్మ, సునీల్, శిరీష, సుధీర్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గుర్రంకొండ: మండలకేంద్రమైన గుర్రంకొండలోని ఏపీ గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శిరీష సూచించారు. ఆదివారం స్థానిక పాఠశాలలో విలేకరులతో మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గానూ 5,6,7, 8 తరగతులలో ఖాళీగా ఉన్న 90సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరిక్ష నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 14 తేదీ సాయంకాలం లోపు ఆధార్, స్టడీ సర్టిఫికెట్, తల్లిదండ్రుల వార్షిక ఆధాయము, కులధ్రువీకరణ పత్రాలతో తమ పాఠశాలలో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులకు ఈనెల 16 ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. విద్యార్థినులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఆలయానికి విరాళం

కురబలకోట: మండలంలోని కనసానివారిపల్లె ఎంపీటీసీ ముదివేటి ఆనందరెడ్డి దిగువబోయపల్లె లక్ష్మీనరసింహ స్వామి నూతన ఆలయ అభివృద్ధికి రూ.10 వేలు విరాళం చేశారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాలతో ఈ ఆర్థిక సాయం అందజేసినట్లు ఆదివారం తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.అశోక్ రెడ్డి,పెద్ద కిట్టన్న, వెంకటరమణ, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో కమిటీల నియామకం

కేవీపల్లె : వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కేవీపల్లె మండలంలోని వివిధ విభాగాల్లో కమిటీలను నియమించినట్లు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. వివిధ విభాగాల్లో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీల వివరాలివే..



అధ్యక్షులు

కొల్లు యర్రమరెడ్డి, కంభం దినేష్‌కుమార్‌రెడ్డి, తెల్లచీర వెంకటసిద్ధులు, తప్పెల రవికుమార్‌రెడ్డి, పొత్తపు సతీష్‌కుమార్‌రెడ్డి, ముప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి, కుప్పల నాగరాజ, గోళ్ల స్వప్న, సాకిరేవుపల్లె జయప్రకాష్‌రెడ్డి, కోటకొండ నాగేశ్వర, కాకిమాని రెడ్డెప్ప, బుక్కే చంద్రానాయక్, పఠాన్ సైపుల్లాఖాన్, వేలపాటి విజయకుమార్, చిన్నరెడ్డివారి గోవర్ధన్‌రెడ్డి, దేవా గణపతి రెడ్డి, చదివే చందనా రెడ్డి, వలిగట్ల బాలకృష్ణ, బొల్లు చౌడయ్య, ఆవులకొండ రమణ, చిన్నకంభం యల్లారెడ్డి, పఠాన్ ఖాదర్‌బాషా, టమకం ఉమాదేవి, రావూరి సురేష్, మర్రిపాటి జగదీశ్వర్‌రెడ్డి, బోసి మహేంద్రరెడ్డి, షేక్ గౌస్‌బాషా, కోటకొండ రాజన్న, శ్యాసక ఆనందస్వామి, పందికుంట వెంకటనాథరెడ్డి, సాకిరేవుపల్లె ప్రసాద్‌రెడ్డి, మిన్నంరెడ్డి మదనమోహన్‌రెడ్డి, మిన్నంరెడ్డి కృష్ణారెడ్డి, గుండ్రే కొండారెడ్డి, చెన్నూరి యల్లయ్య, బండారు వేణుగోపాల్, ముసలి రవీంద్రరెడ్డి, ఆవుల వేణుగోపాల్, చిరసాని వెంకటరమణారెడ్డి, పుట్టా సురేంద్రనాథరెడ్డి, మోడెం పెద్దసిద్ధయ్య, పసుపులేటి నాగేశ్వర, బుక్కే కృష్ణవేణి, కంభం శ్రీనాథరెడ్డి, చిన్నపోతుల రెడ్డెప్ప నియమితులయ్యారు.

జిల్లా, మండల ఉపాధ్యక్షులు

పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ముసలి రెడ్డెప్పరెడ్డి, కుంటిమేకల విజయభాస్కర్‌రెడ్డి, దున్నెలపల్లె అశోక్‌కుమార్‌రెడ్డి, బత్తుల రామ్మోహన, గుండ్లూరు ముబారక్ ఖాన్, గోళ్ల దొరబాబు, బుక్కే శ్రీరాములునాయక్ నియమితులయ్యారు.

కార్యదర్శులు

పోతిరెడ్డి ఆనందరెడ్డి, మద్దిపట్ల రాంప్రసాద్‌నాయుడు, కోదండ ద్వారక (సిరినాయుడు), వల్లెపు వీరమోహన్, పొత్తపు కేశవరెడ్డి, సాకిరేవుపల్లె శ్రీకాంత్ రెడ్డి, ఆవులకుంట శ్రీనివాసులు, చామంచుల సిద్ధయ్య, తెల్లచీర ఆంజినేయులు, మద్దిపట్ల కిరణ్, చదివే హర్షవర్ధన్‌రెడ్డి, ముసలి ద్వారకనాథరెడ్డి, మల్లు శ్రీనివాసులురెడ్డి, రాజన్న, తనుకు వెంకటరమణ, కుర్రపోతుల నారాయణ, చింతపర్తి చంద్రయ్య, బరిపిరెడ్డి రెడ్డెప్పరెడ్డి, చిన్నకంభం యర్రమరెడ్డి, కుప్పం దేవేంద్రరెడ్డి, రామన్నగారి రామ్మోహన్‌రెడ్డి, కంభం వేణుగోపాల్‌రెడ్డి, పఠాన్ అబుబకర్, మేకల రాజశేఖర్ రెడ్డి, పుట్టా అమరనాథరెడ్డి, గజ్జెల బాలకృష్ణారెడ్డి, సుంకరి గణేష్, ఉప్పుతోల వెంకటయ్య, మల్లు నాగసురేంద్రరెడ్డి, షేక్ అమీర్‌బాషా, తిప్పారెడ్డిగారి వెంకటరమణారెడ్డి, సాకిరేవుపల్లె యతీష్‌రెడ్డి, ముసలి హరీష్‌కుమార్‌రెడ్డి, పచ్చిపాల రెడ్డెయ్యనాయుడు, కోటకొండ విష్ణుప్రసాద్, కోటకొండ రమేష్, కుర్రపోతుల వెంకటరాజు, గుండ్లూరు సుధాకర్, మార్రేళ్ల భాస్కర్, మల్లెల రెడ్డిశేఖర్, పల్లపు శ్రీనివాసులు, కాకిమాని రెడ్డెప్ప, జిల్లా స్పోక్స్‌పర్సన్‌గా గుండ్లూరు జయరామ చంద్రయ్య నియమితులయ్యారు.

కార్యవర్గ సభ్యులు

పసుపులేటి వీరభద్ర, పోతగాని సుధాకర, మన్నెరు మునీంద్ర, చింతమరెడ్డి దానం రెడ్డి, ఓర్సు వెంకటరమణ, తిమ్మారెడ్డిగారి వెంకటరమణారెడ్డి, కన్నెమాని చంద్రయ్య, గాలి ఆదినారాయణ, వై. వెంకటరమణారెడ్డి, తుమ్మల నాగసుబ్బారెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియమితులయ్యారు.

కూటమి ప్రభుత్వంపై ఇంటింటా జనాగ్రహం

నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్

మదనపల్లె రూరల్ : సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ హామీలు గుప్పించి అధికారం చేపట్టి ఏడాది పూర్తి కావస్తున్నా ఇప్పటివరకు ఎన్నికల హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్న చంద్రబాబు తీరుపై ఇంటింటా జనాగ్రహం పెల్లుబుకుతోందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ అన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పెంచుపాడు, బొమ్మనచెరువు పంచాయతీల్లో బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నిసార్ అహ్మద్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లారు. కూటమిప్రభుత్వం చేసిన మోసాలు, వంచించిన తీరుపై ప్రజలకు వివరించారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటే, ఆయా కుటుంబాలకు కలిగే లబ్ధిని వివరించారు. రైతు సంతోషంగా ఉంటే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేసిందన్నారు.



చంద్రబాబు మేనిఫెస్టో క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న నిసార్ అహ్మద్, కరుణాకర్‌రెడ్డి

రామసముద్రం-మదనపల్లె డబుల్‌రోడ్డు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అక్రమ కేసులకు, బెదిరింపులకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భయపడాల్సిన పనిలేదన్నారు. జగనన్న 2.0 లో కార్యకర్తల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్ దండు కరుణాకర్‌రెడ్డి, సాలమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు దండుకృష్ణారెడ్డి, మనోహర్, మజ్జిగ కేశవ, రామచంద్ర, సుబ్బలక్ష్మి, ఈశ్వర్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డి విడుదల కోసం ప్రార్థనలు

గుర్రంకొండ: అక్రమ కేసులో అరెస్టయిన ఎంపీ మిథున్‌రెడ్డి విడుదల కావాలని గుర్రంకొండలోని హజరత్ కమాల్‌బాషా దర్గాలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆదివారం స్థానిక హజరత్ కమాల్‌బాషా దర్గాలో జెడ్పీటీసీ సద్రీున్ ముక్తియార్, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ముక్తియార్ అలీఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కక్ష గట్టి మిథున్‌రెడ్డిని వేధించడం దారుణమన్నారు. నిరాధారమైన ఆరోపణలతో కేసులు పెట్టి జైల్లో నిర్బంధించడం తగదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఆయనపై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని కోరారు. హౌస్‌ఫెడ్ కార్యదర్శి గయాజ్ అహ్మద్, మండల మాజీ ఆర్బీకే డైరెక్టర్ సిమెంట్ మురాషా, వార్డు సభ్యులు ఇర్షాద్, అన్వర్, నాయకులు ఇంతియాజ్, బ్రిటీష్, కమాల్‌బాషా, జమీర్, మహబూబ్‌బాషా, అన్సర్ పాల్గొన్నారు.



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం



మదనపల్లె సిటీ: జెండా ఆవిష్కరణలో యూటీఎఫ్ నాయకులు



పీలేరు: యూటీఎఫ్ జండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

మదనపల్లె సిటీ: ఉపాధ్యాయ సమస్యలపై యూటీఎఫ్ నిరంతర పోరాటాలు చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో యూటీఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఒకవైపు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే మరో వైపు పాఠశాలల పరిరక్షణ, విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమాజంతో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సహాధ్యక్షురాలు హేమలత 51 సంవత్సరాలలో యూటీఎఫ్ సాధించిన విజయాలు గురించి వివరించారు. బాషా పండితులకు గ్రేడ్ వన్ స్కేల మున్సిపల్, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నేరుగా జీతాలు, 1998లో ఉపాధ్యాయుల బదిలీలు కౌన్సెలింగ్ విధానం, అప్రెంటిస్ విధానం రద్దు చేయించడం, రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించామని తెలిపారు. సీనియర్ నాయకులు ఎస్.రవిప్రకాష్, విజయకుమార్, సుధాకర్, శివ, మనోహర్, అంజాద్, శ్రీనివాసులు, భార్గవి, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

పీలేరు : విద్యారంగంలో జరుగుతున్న అవినీతిపై యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర నాయకులు సదాశివరెడ్డి తెలిపారు. ఆదివారం పీలేరులో 52వ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సదర్భంగా యూటీఎఫ్ జెండాను సంఘం నాయకుడు రాధాకృష్ణ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 1974 ఆగష్టు 10వ తేదిన యూటీఎఫ్ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. సంఘం ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఎనలేని సేవలు చేసిందని అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పీఆర్సీ, అరియర్స్, 12వ పిఆర్సీ కమిషన్ నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంగారెడ్డి, సుధాకర, ఈశ్వర, మహేంద్ర, వేణుగోపాల్, చంగల్‌రాయులు, రాధాక్రిష్ణ, నాయక్, విజయ్‌కుమార్, నారాయణ నాయుడు, రవికుమార్, దేవేంద్రరెడ్డి, వెంకటేశ్, కరుణాకర్, వెంకటశివ పాల్గొన్నారు

తప్పుడు పత్రాలతో అక్రమ నిర్మాణం

ఓ మహిళ ఆవేదన

కురబలకోట: కురబలకోట మండలం దొమ్మన్నబావి సమీపంలో హైవే పక్కన ఉన్న తమ స్థలాన్ని ఓ నాయకుడు తప్పుడు పత్రాలతో ఆక్రమించి అక్రమ నిర్మాణం చేశారని కురబలకోట కస్బాకు చెందిన పర్వీన్, రేష్మా, దివ్యాంగుడు రియాజ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం మేరకు మండలంలోని దొమ్మన్నబావి దగ్గర హైవే పక్కన వీరికి విలువైన భూమి ఉంది. 2005లో సబ్ డివిజన్ కూడా చేశారు. 2022లో హైవే విస్తరణలో భాగంగా నష్టపోయిన భూమికి పరిహారం కూడా అందుకున్నారు. మిగిలిన 28 సెంట్లు స్థలానికి 2023లో సబ్ డివిజన్ చేసి రెవెన్యూ రికార్డులో కూడా నమోదు చేశారు. తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన ఈ భూమి వీరి స్వాధీన అనుభవంలో ఉంటూ వచ్చింది. హైవే పక్కన ఉండడంతో ఈ భూమి విలువ ప్రస్తుతం రూ.4 కోట్లకు పైగా ఉంటోంది. కురబలకోటకు చెందిన ఓ పార్టీకి చెందిన నాయకుడు కూటమి నాయకుల అండదండలతో ఓ రూమును నిర్మించారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తమపై దౌర్జన్యానికి వచ్చారని బాధిత మహిళలు వాపోతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా కూటమి నాయకులకు కొమ్ముకాయడంతో న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. ఈ విషయమై స్థానిక తహసీల్దారు ధనుంజయులను విచారించగా భూ సమస్యపై విచారించడంతో పాటు రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలు నేర్పాలి

మదనపల్లె రూరల్ : పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేర్పాలని శ్రీశారద దత్తపీఠం సుబ్రహ్మణ్య భారతి సూచించారు. ఆదివారం పట్టణంలో విశ్వహిందూ పరిషత్ నూతన కార్యాలయాన్ని బండన్న పీఠం పగడాల లక్ష్మీపతిస్వామితో కలిసి ప్రారంభించారు. వీహెచ్‌పీ దక్షిణాంధ్రప్రాంత ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ హైందవ శంఖారావ మహాసభతో హిందువుల ఐక్యత ప్రపంచానికి తెలిసిందన్నారు. మదనపల్లెలో ఏర్పాటు చేసిన వీహెచ్‌పీ కార్యాలయం హిందువులను చైతన్యపరిచే కార్యక్రమాలను చేపట్టి సంఘితం చేయాలని పిలుపునిచ్చారు. వీహెచ్‌పీ ప్రాంత కార్యదర్శి కోటేశ్వరరావు, మదనపల్లె అధ్యక్షులు రామ్మోహన్, సురేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీహెచ్‌పీ దక్షిణాంధ్రప్రాంత ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి

నాగారపమ్మకు పూజలు

సుండుపల్లె : మండల పరిధిలోని పెద్దినేనికాలువ గ్రామ పంచాయతీ బండకాడ ఈడిగపల్లెలో వెలసిన శ్రీ నాగారపమ్మకు శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ఉదయాన్నే పూజారులు అమ్మవారిని పూలు, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి, పంటలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

బాబు పాలనపై రెఫరెండం పెడితే తిరుగుబాటు

- బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీకి అనూహ్య స్పందన
- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



బి.కొత్తకోట: ఏడాది చంద్రబాబు పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ పెడితే ప్రజలు తిరుగుబాటు స్థాయిలో స్పందించి వ్యతిరేకిస్తారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు తన పాలన ద్వారా ఏం చేశారని ప్రశ్నించారు. ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ టీడీపీకి గుండెకాయ, ఎన్ని కష్టాలైనా అమలు చేసి తీరుతాం అని పదేపదే ప్రకటించి, తీరా అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తారా అని నిలదీశారు. సంపద సృష్టించి ప్రజలకు పంచుతామని చెప్పి ఇప్పుడు పారిశ్రామిక వేత్తలను పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని ఒత్తిడి చేస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల హామీలపై గొప్పగా చెప్పుకున్న కూటమి నేతలు వాటిని అందరికి అమలు చేయకుండా మోసం చేశారన్నారు. ఏ ఒక్క హామీనైనా కత్తెర వేయకుండా, నిజాయితీగా అమలు చేయలేదని విమర్శించారు. పేదరికం పోవాలంటే పారిశ్రామిక వేత్తలు దత్తత తీసుకోవడం కాదని, ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, ఆ విషయం విస్మరించి వ్యవహరించడం ఫర్టీఇయర్స్ ఇండస్ట్రీగా చెప్పుకునే చంద్రబాబుకు తెలియకపోవడం హాస్యాస్పదమన్నారు. పారిశ్రామికవేత్తలు, అధికారుల దత్తతతో పేదరిక నిర్మూలన అసాధ్యమన్నారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోందని తెలిపారు.

ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం

మదనపల్లె సిటీ: నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు చేయూతనిచ్చి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నట్లు లయన్స్ కంటి ఆస్పత్రి చైర్మన్ బి.భాస్కర్‌నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక సొసైటీకాలనీలోని లయన్స్ కంటి ఆస్పత్రిలో ఇంజనీరింగ్ చదువుతున్న నలుగురు విద్యార్థులకు రూ.4లక్షలు, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన పది మంది విద్యార్థులకు రూ.లక్ష నగదును మిట్స్ డీమ్డ్ యూనివర్శిటీ చాన్సలర్ నాదెళ్ల విజయభాస్కర్‌చౌదరి అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ చదువులో రాణించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామని తెలిపారు. ప్రతి ఏడాది చదువులో ప్రతిభకనబరిచిన విద్యార్థులను ఆర్థికంగా చేయూత ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం భాస్కర్‌నాయుడు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గంగారపు గౌతమ్, ఆడిటర్ ప్రసాద్, బోడిపాటి శ్రీనివాస్, జంగాల శివరాం, అప్పినపల్లి భాస్కరాచారి, రవికాంత్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి చెక్కు అందజేస్తున్న చాన్సలర్ విజయభాస్కర్‌చౌదరి

ఫిఫ్టీ పర్సెంట్ రాయితీ

కురబలకోట: మదనపల్లె ఏబీఎస్ (అనురాధ భాస్కర్ నాయుడు) ట్రస్టు ద్వారా చదువుకునే వారికి తమ మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలో యాభై శాతం రాయితీతో విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పిస్తామని ఆ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ నాదేళ్ల విజయభాస్కర్ చౌదరి అన్నారు. మదనపల్లెకు ఖ్యాతి తెచ్చేలా మిట్స్ యూనివర్సిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంత రుణం తీర్చుకోడానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. తాను ఎన్నో దేశాలు తిరిగానని మదనపల్లె చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడతామన్నారు.

డాక్టర్ పాల్ రవికుమార్ సేవలు మరువలేనివి

మదనపల్లె రూరల్ : సంతపురం డీసీహెచ్ఎస్‌గా పనిచేస్తూ, పదవీవిరమణ పొందిన ఈఎన్‌టీ వైద్య నిపుణులు డాక్టర్ పాల్ రవికుమార్ సేవలు మరువలేనివని బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు పీటీయం శివప్రసాద్ కొనియాడారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వీసీకే పార్టీ, బాస్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్.పాల్ రవికుమార్‌కు ఆత్మీయ సన్మానసభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణుడిగా, వైద్యాధికారిగా పాల్ రవికుమార్ 31 ఏళ్ల పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించారని తెలిపారు. అంబేడ్కర్ చెప్పిన శీలవంతమైన జీవన మార్గాన్ని కొనసాగిస్తూ, పే బ్యాక్ టూ ద సొసైటీ కోసం జ్ఞానాన్ని, ధనాన్ని, సమయాన్ని వెచ్చిస్తున్న సిసలైన అంబేడ్కర్ అనుచరుడు డాక్టర్ పాల్ రవికుమార్ అని కొనియాడారు. రిటైర్డ్ ఎంఈఓ పోతబోలురెడ్డెప్ప, ఎస్‌బీఐ మునివెంకటప్ప, భూదేవి, ముత్యాలమోహన్, నీరుగట్టి రమణ, ఉద్యోగసంఘ నాయకులు చిట్టిబాబు, శీనప్ప, పార్థసారధి, జయకుమార్, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ పాల్ రవికుమార్‌ను సన్మానిస్తున్న బాస్, వీసీకే పార్టీ నాయకులు